# తెలుగువాహిని

The newsletter of Western Australia Telugu Association Inc.

సెప్టెంబర్, 2011

సంపుటి 1    సంచిక 2


## ఈ సంచికలో. . .


| | |
|---|---|
| మన పండగలు | 2 |
| వాటా కార్యక్రమాలు | 4 |
| ఆధ్యాత్మికం | 3 |
| వాటా కార్యక్రమాలు | 4 |
| సాహితి | 7 |
| ఆటవిడుపు | 8 |
| బాల వినోదిని | 9 |
| అవి ఇవీ | 10 |


# దీపావళి శుభాకాంక్షలు

ప్రియమైన తెలుగువారికి,

పండగలు కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కలిసి, మెలిసి జరుపుకోవల్సిన తరుణం. ఈ దీపావళి పండుగ సందర్భంగా పెర్త్ లోని తెలుగువారందరం, తమ మధ్యగల విభేదాలు మరచి, పొరపొచ్చలు లేకుండా, సంతోషంగా దీపావళి సంబరాలు జరుపుకుందాం.



ఈరంకి మూర్తి, ఛైర్ పర్సన్

వెస్టర్న్ ఆస్ట్రేలియా తెలుగు అసోసియేషన్ ఏర్పడి కేవలం తొమ్మిది నెలలు మాత్రమే కావొస్తోంది. ఈ కొన్ని సమయంలోనే ఎన్నో ఆసక్తికరమైన కార్యక్రమాలను నిర్వహించింది. ఈ సందర్భంగా మనం కలిసి గడిపిన కాలాన్ని గురించి నెమరువేసుకోవటంతో పాటు, మన భవిష్యత్ ప్రణాళికను గురించిన అవగాహన ఏర్పరుచుకోవటం ఎంతో అవసరం.

- ఈ సంవత్సరం దురదృష్టకరమైన సంఘటనతో ప్రారంభమైంది. రెండు తెలుగు కుటుంబాలు తమ ఆత్మీయులను కోల్పోయి, దు:ఖసాగరంలో మునిగి పోయాయి. ఈ గడ్డు సమయంలో తెలుగువారందరూ కలిసికట్టుగా నిలబడి బాధిత కుటుంబాలకు అండగా నిలపడ్డాయి.
- నూతన విద్యాసంవత్సరం ఆరంభమయిన సందర్భంలో సరస్వతీ పూజ జరిపి పిల్లలకు, పెద్దలకు ఆహ్లాదం కలిగించే రీతిలో ఆట,పాటలు నిర్వహించాం.
- తెలుగు నూతన సంవత్సరాదిని సాంప్రదాయరీతిలో, జరుపుకున్నాం. పంచాగం శ్రవణం, కవి సమ్మేళనం, సాంప్రదాయ నృత్యాలు, పాటలతో తెలుగుతనాన్ని జ్ఞప్తికి తెచ్చుకోవటంతో పాటు, ఉగాది పచ్చడిని కూడా కలిసి పుంచుకున్నాం.
- ఏప్రిల్ మాసంలో, ఇతర సంఘాలతో కలిసి దేవాలయ నిర్వహణకు విరాళాలను సేకరిచటంలో మన వంతు కృషి చేశాం. తెలుగు వనితల ఉత్సాహం వల్లహైద్రాబాద్ డిలైట్స్ భారీగా విరాళాలను సేకరించగలిగింది.
- 3వ వార్షక క్రికెట్ టోర్నమెంట్న్ ను మూడురోజులపాటు సమర్ధవంతంగా నిర్వహించాం.
- సనాతనధర్మ బ్రహ్మశ్రీ  సామవేదం షణ్ముఖ శర్మగారు మన పెర్త్ కు విచ్చేసి మన ఆతిథ్యం స్వీకరించటంతోపాటు, ఐదురోజులపాటు తమ ప్రవచనాలతో మన సంస్కతి పట్ల అవగాహన కల్పించారు. అంతేకాక తమ రుషిపీఠం మ్యాగజన్ లో ప్రత్యేకంగా పెర్త్ లో ఆయన అనుభావాల గురించి ప్రస్తావించటం మనందరికి గర్వకారణం.
- అన్నమాచార్య కీర్తనలపై డా. పప్పువేణుగోపాల రావుగారి ప్రసంగాలు మనందరిని మంత్రముగ్ధులను చేశాయి.
- మొట్టమొదటిసారిగా స్వాతంత్ర్యదినోత్సవ సంబరాలలో మన తెలుగు పిల్లలు పాల్గొని, ఏరువాక సాగారో... అంటూ తెలుగు సంస్కృతిని పెర్త్ లోనిఇతర భారతీయులకు చవిచూపించారు.
- సామూహిక సత్యనారాయణ వ్రతం, వినాయక చవితి పూజలు  భారతీయ సంస్కృతి పట్ల మన భక్తిభావలను తెలియ చేశాయి.
- ఇతర దక్షిణభాషాసంఘాలతో కూటమిగా ఏర్పడి వాటా అనేక కార్యక్రమాలను నిర్వహించింది. క్రికిట్ , వాలీబాల్ పోటీలు నిర్వహించటంతోపాటు పద్మశ్రీ శోభన నృత్య ప్రదర్శనను నిర్వహణలో కూడా వాటా మళయాళీ సంఘంతో చేతులు కలిపి ముందుకు నడిచింది.
- వాటా నాయకత్వంలో ఫోరం ఆఫ్ సౌత్ ఇండియన్ ఈ ఏడాది దీపావళి వేడుకలను ఆర్భాటంగా నిర్వహించనుంది.

ఈ తెలుగువాహిని  పత్రిక మనఅందరికి ఒక వారధిగా నిలపడి, తెలుగు సంస్కృతీ, సాహిత్యాలను పెంపొందిస్తుందని ఆశిస్తున్నాను. చివరగా, ఈ దీపావళి పండుగ అందరికి, ఆయురారోగ్య, ఐశ్వర్యాలను కలగచేయాలని కోరుకుంటూ, అందరికీ ***దీపావళి శుభాకాంక్షలు.***


వాటా కార్యవర్గం :

*ఈరంకి మూర్తి*

ఛైర్ పర్సన్

భవానీ శంకరం

తాత్కాలిక అధ్యక్షుడు

వన్నంరెడ్డి ప్రసాద్

సెక్రటరీ

ఆకెళ్ళ వెంకట్

కోశాధికారి

# మన పండగలు: దసరా

Long ago there was an 'asura' named 'Mahishaasura' who armed with the power of the boon Lord Brahma gave him created havoc on earth and in 'Swargam' (paradise). When the Gods approached Lord Brahma to save them from his tyranny he admitted that since it was his boon that gave him the power he could not do anything against it and suggested they plead Lord Vishnu. When Lord Vishnu heard their pleas he knew he alone could not destroy the demon so Brahma Vishnu and Maheswara (Shiva) combined their power and from their eyes a brilliant light emitted and converged at the ashram of rishi 'kaatyana'. From the brilliant light emerged 'Katyaayani' . The Mother proclaimed that she is the power who has created the universe and it is her energy that resides in Brahma, Vishnu and Maheswara. Then she rode on her lion and fought against Mahishasura. They fought for nine days and nine nights before

**1st day** - 'Asvayuja padyami' - **Swarnakavachalankruta Durga**
**2nd day** - 'Asvayuja vidhiya' - **Sri Bala Tripurasundari**
**3rd day** - 'Aswayuja tadhiya' - **Gayatri**
**4th day** -'Aswayuja chavithi' - **Annapoorna**
**5th day** - 'Aswayuja pachami' - **Sri Lalitha Tripurasundari** - LalithaPanchami
**6th day** - 'Aswayuja Shasti' - **Sri Maha Lakshmi** - Maha shasti
**7th day** -'Aswayuja saptami' - **Maha Saraswati** - Mahasaptami
**8th day** -'Aswayuja astami' - **Durga** - **Durgastami**
**9th day** -'Aswayuja navami' - **Mahishasura amrdini** - **Maharnavami**
**10th day** -'Aswayuja dasami' - **Sri Rajarajeswari Devi** - **Vijayadasami**

she slew the demon. Hence from 'padyami' to 'navami' the Navaratri is celebrated and during the tenth day '*Vijayadasami*', Vijaya Durga is worshiped to conclude the celebrations. During the Navaratri, Durga is worshiped in nine different forms.

ఈ సంత్సరం శరన్న వరాత్రుల సందర్భంగా కానింగ్ వేల్ గుడిలో జరిగే ఉత్సవాల్లో, అక్టోబర్ 5, 2011న వాటా ఆధ్వర్యంలో సరస్వతి పూజను నిర్వహిస్తారు. పూజచేయించుకోలదలచిన భక్తులు శ్రీలక్ష్మణ్ గాదిరాజుగారిని **(0433202246)** సంప్రదించగలరు.

# దీపావళి



Diwali, the festival of lights, celebrates the abundance of autumn harvest and is dedicated to various gods and goddesses. The festival gets its name from the row (*avali)* of clay lamps (or *deepa)* that Indians light outside their homes to symbolize the inner light that protects us from spiritual darkness. Hindus interpret the Diwali story based upon where they live:

- In North India they celebrate the story of King Rama's return to Ayodhya after he defeated Ravana by lighting rows of clay lamps.
- South India celebrates it as the day that Lord Krishna defeated the demon Narakasura.
- In western India the festival marks the day that Lord Vishnu, the Preserver (one of the main gods of the Hindu trinity) sent the demon King Bali to rule the nether world.

In all interpretations, one common thread rings true—the festival marks the victory of good over evil.




Diwali also celebrates the gracious nature of the three goddesses, **Lakshmi**, **Kali** and **Saraswati**. Dhanteras (two days before Diwali) is dedicated to Lakshmi, whose blessings are essential for a prosperous, fruitful and peaceful life. Kali-Chudash (the day before Diwali) is dedicated to Maha Kali whose strength we seek to maintain the wealth we have. Strength, physical, mental and spiritual, is essential for all of us to lead a happy life. Diwali itself is dedicated to goddess Saraswati. Knowledge is the ultimate wealth, for it cannot be stolen from you; it is also the ultimate strength, for it often defeats brute force.

# ఆధ్యాత్మికం. . .

## ఉషస్సు అనగా ఏమిటి?

*ఉదయే బ్రాహ్మణో రూపం, మధ్యాహ్నే తు మహేశ్వర:*
*సాయంకాలే స్వయం విష్ణు:, త్రిమూర్తిశ్చదివాకర:*

సూర్యోదయకాలమునకు ముందు, తెల్లవారుఝాము *ఉషస్సు* అనబడును. ఉసాసుందరి రాత్రికి అక్క, ఆకాశమునకు కూతురు, వరణునకు చెల్లలు, స్వర్గమునకు పుత్రిక, కాంతులు విరజిమ్మెడి ఒక యువతి వలె శోభిల్లుచు ఆమె సకల ప్రాణులను మేల్కోలుపును. ఆమె తన ఆరాధ్య దైవమైన సూర్యుని మార్గమును సుగమము చేయును. రుషులు ఈ సమయమున మోక్షప్రాప్తికై సాధనలు సల్పుదురు.

## సూర్యుడు ఎలా వెలుగొందుతాడు?

*ధాతౌ*, యను సూర్యుడు చైత్రమాసంలో *కృతస్థలి* అను అప్సరస, పులస్త్యుడు అను రుషి, వాసుకి అను సర్పం, రథకృత్ అను యక్షుడుతో కలిసి ఉండును. ధాతౌయను సూర్యుడు ఎనిమిదివేల కిరణల ప్రభతో రక్త వర్ణుడై వెలుగొందతాడు.



## వైశాఖ మాసమున సూర్యుడెలా ఉంటాడు ?

వైశాఖమాసమున సూర్యభగవానుడు *అర్యముడు* అను పేరుతో , పులహుడు అను రుషితో, అథౌజుడు అను యక్షునితో, పుంజికస్థలి అను అప్సరసతో, ప్రహేతి అను రాక్షసునితో, కచ్ఛనీరము అను సర్పంతో, నారదుడు అను గంధర్వుడితో కలిసి తన రథముపై శయనించును. అర్యముడు పదివేల కిరణములతో ప్రకాశించుచూ, పీతవర్ణుడై, మేరు పర్వత శిఖరములపై తిరుగుచు, కమలములను వికసింపచేయును.

## జ్యేష్ఠ మాసమున సూర్యుడెలా ఉంటాడు ?

జ్యేష్ఠమాసమున సూర్యభగవానుడు *మిత్ర* అను పేరుతో , అత్రి అను రుషితో, రథస్వనుడుఅను యక్షునితో, మేనక అను అప్సరసతో, పౌరుషేయుడు అను రాక్షసునితో, తక్షకుడు అను సర్పంతో, హాహా అను గంధర్వుడితో కలిసి తన రథముపై పయనించును. మిత్రాదిత్యుడు రాత్రిని నివారించుటలో సమర్ధుడై, ఉదయాద్రిని ఆశ్రయించినవాడై, చీకట్లను పారద్రోలుచూ ఏడువేల కిరణములతో ప్రకాశించుచూ ఉండును. ఈయన అరుణవర్ణుడు.

## ఆషాడ మాసమున సూర్యుడెలా ఉంటాడు?

ఆషాడమాసమున సూర్యభగవానుడు *వరుణుడను* పేరుతో మిగుల తపింపచేయును. అప్పుడు వశిష్ట మహర్షి, సహజన్యడను యక్షుడు, రంభ అను అప్సరస, చిత్రస్వనుడను రాక్షసుడు, శుక్రుడు అను సర్పం, హుహూ అను గంధర్వుడితో కలిసి తన రథముపై పయనించుదురు. ఈ ఆదిత్యుడు ఐదువేల కిరణములతో ప్రకాశించుచూ, శ్యామలవర్ణముతో విలసిల్లుచుండును.

## శ్రావణ మాసమున సూర్యుడెలా ఉంటాడు ?

శ్రావణ మాసమునకు అధిపతైన సూర్యుడు *ఇంద్రాదిత్యుడు*. ఈయన రథముపై అంగిరుడు అను రుషి, శ్రోత అను యక్షుడు, ప్రమ్లోచ అను అప్సరస, వర్యుడు అను రాక్షసుడు, ఏలాప్రతము అను సర్పం, విశ్వావసువు అను గంధర్వుడు సంచరించుదురు. ఈయన సహస్రకాంతులతో ప్రకాశించుచూ ఏడువేల కిరణములతో విరాజిల్లును. ఈయన శ్వేతవర్ణుడు.

## భాద్రపద మాసమున సూర్యుడెలా ఉంటాడు ?

భాద్రపదమాసమున సూర్యభగవానుడు *వివస్వంతుడను* పేరుతో తన రథముపై పయనించును. ఆయనతో భృగు మహర్షి, అసారణుడు యక్షుడు, అనుమ్లోచ అను అప్సరస, వ్యాఘ్రుడను రాక్షసుడు, శంఖపాలుడను సర్పం, ఉగ్రసేనుడను గంధర్వుడు కలిసి పయనించుదురు. మహాతేజస్వియైన వివస్వంతుడు పదివేల కిరణములతో ప్రకాశించుచూ, గోధుమవర్ణముతో విలసిల్లుచుండును.

## మాఘ మాసమున సూర్యుడెలా ఉంటాడు?

మాఘమాసమున సూర్యభగవానుడు పూష పేరుతో తన రథముపై పయనించును. ఆయనతో గౌతమరుషి, సురుచి యక్షుడు, ఘృతాచి అను అప్సరస, వాతుడను రాక్షసుడు, ధనుంజయుడను సర్పం, సుషేణుడను గంధర్వుడు వెంట పయనించుదురు. పుషాదిత్యుడు సహస్రకిరణుడై సకలపాపములను హరించును. ఆరువేల కిరణములతో ప్రకాశించుచూ, లత్తుక వర్ణముతో భాసిల్లును.

## ఫాల్గుణ మాసమున సూర్యుడెలా ఉంటాడు ?

ఫాల్గుణమాసమున సూర్యభగవానుడు *పర్జన్యుడు* పేరుతో తన రథముపై సంచరించును. ఆయనతో భరద్వాజ మహార్షి, క్రతువను యక్షుడు, సేనజిత్తను అప్సరస, వర్చను రాక్షసుడు, ఐరావతమను సర్పం, విశ్వుడను గంధర్వుడు రథముపై నుందురు. ఈ పర్జన్యాదిత్యుడు మొదట సమస్త సృష్టిని తపింపచేసి, పిమ్మట వర్షముల గురిపించును. ఈయన తొమ్మిదివేల కిరణములతో ప్రకాశించుచూ, అరుణ వర్ణముతోనుండను.

## మార్గశిర మాసమున సూర్యుడెలా ఉంటాడు ?

మార్గశిరమాసమున అంశమంతుడను సూర్యుడు తన రథముపై సంచరించును. కశ్యపమహర్షి, విద్యుచ్ఛత్రువు అను రాక్షసుడు, ఊర్వశి అను అప్సరస, తారక్ష్యడను యక్షుడు, మహాశంఖమను సర్పం, రుతుసేనుడను గంధర్వుడు వెంటనుందురు. ఈ సూర్యుడు ఐశ్వర్యంను గ్రహించును. తొమ్మిదివేల కిరణములతో ప్రకాశించుచూ, ఆకుపచ్చ వర్ణముతో శోభిల్లును.

తరవాయి భాగం ... 7వ పేజీలో

## వాటా కార్యక్రమాలు



**ఉగాది వేడుకలు :** ఏప్రిల్ 3న వాటా ఆధ్వర్యంలో తెలుగు వారందరూ సాంప్రదాయరీతిలో ఉగాది వేడుకలను జరుపుకున్నారు. శ్రీ హరి శీలప్పగారి పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం, కుమారి అమూల్య, ఐశ్వర్య మరియు నైనాల భరతనాట్యం, ఉగాది పచ్చడి తెలుగుతనాన్ని గుర్తుకు తెచ్చింది. ఈ సందర్భంగా వివిధ అంశాలలో ప్రతిభ కనపర్చిన బాల, బాలికలకు వాటా పురస్కారాలను అందచేసింది. అలాగే కవి సమ్మేళనంలో ఉత్తమ కవితకు కూడా బహుమతిని అందచేసింది.



**బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రవచనాలు :** మే 1 నుండి 5వ తారీఖు వరకు ఐదురోజులపాటు బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారు వివిధ అంశాలపై ప్రవచన ప్రసంగాలు చేశారు. నిత్యపూజా విధాన ప్రాశస్త్యం, ఆది శంకరాచార్యుల వారు జాతికి అందించిన సందేశం, విష్ణు సహస్రనామ వైభవం, హిందూ వివాహాలలో సాంప్రదాయాలు ఔనిత్యం మున్నగు విషయాలపై ఆయన ప్రసంగాలు చేశారు.

**తెలుగు వాగ్గేయకారుల ఉత్సవం :** తిరుమల వేంకటేశ్వర స్వామికి జరిగే అరుదైన ఉత్సవాలను తిలకించే అవకాశం పెర్త్ తెలుగువారికి దక్కింది. తెలుగు వాగ్గేయకారుడు



అన్నమయ్య పదకవితల విశిష్టతను తెలుపుతూ శ్రీ పప్పు వేణుగోపాలరావుగారు రెండురోజులపాటు ప్రసంగాలు చేశారు. వేంకటేశ్వరస్వామికి జరిగే ఉత్సవాల్లో ఏఏ సందర్భాల్లో ఏఏ సంకీర్తనలను అన్నమయ్య రచించి ఆలపించాడో వాటి ప్రాధాన్యత, సొగసులను కళ్లకు కట్టినట్టుగా వివరించారు. అలాగే పోతన కవిత్వంలోని శృంగారం, శ్రీనాథుని కవిత్వంలోని భక్తిని కూడా ఈ సందర్భంగా ఆయన వివరించారు. అంతేకాక ముత్తుస్వామి దీక్షితులవారు రచించిన కమలాంబిక నవావర్ణ కృతులు, శ్రీ చక్రంలో వాటి ప్రాముఖ్యతను కూడా వివరించారు. రెండురోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లలు అన్నమయ్య, రామదాసు, ముత్తుస్వామి దీక్షితార్ కీర్తనలను ఆలపించారు.

**ఇండియన్ ఫుడ్ ఫెయిర్ :** ఏటా హిందూ అసోసియేషన్ జరిపే ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా ఈ సంవత్సరం కూడా వాటా హైద్రాబాద్ డిలైట్స్ స్టాల్ ఏర్పాటు చేసింది. రుచికరమైన ఆంధ్రా వంటకాలతో అందరికి ఆకట్టుకుంది. వంటకాలు అమ్మగా వచ్చిన సొమ్మును శివన్ దేవాలయానికి విరాళంగా అందచేశారు.




**ఉగాది వేడుకలలో ఉత్తమ కవితగా ఎన్నికైన కవిత**

దేవుడా
చెప్పుకుందుకు జాబు ఇచ్చావు
చూపించుకుందుకు ఫోటో కార్డు ఇచ్చావు
నడుపుకుందుకు car ఇచ్చావు
కానీ అందులో పెట్రోల్ వేయుట మరిచావు
దేవుడా
కూర్చుందుకు కుర్చీ ఇచ్చావు
పడుకుందుకు మంచం ఇచ్చావు
ఉండడానికి ఇల్లు ఇచ్చావు
కానీ జీవితాంతం తీర్చుకునేందుకు mortgage అనే అప్పు
ఇచ్చావు
దేవుడా
WATA treasurer పోస్ట్ ఇచ్చావు
commonwealth బ్యాంకు ఎకౌంటు ఇచ్చావు
కానీ అందులో డబ్బులు వేయటం మరిచావు
ఈ నా సుత్తి అంతా విని చప్పట్లు కొట్టటానికి
WATA audience నిచ్చావు
అందుకే నువ్వు నాకు నచ్చావు

**వెంకట్ ఆకెళ్ళ**

### తెలుగు సాహితీ గ్రంధాలయము

*తెలుగు సాహితీ అభిమానులకు ఆనందం కలిగించే అంశం తెలుగు సాహితీ గ్రంధాలయము. గత మే మాసంలో ఈ గ్రంధాలయాన్ని ప్రారంభించారు. ఈ గ్రంధాలయానికి ఎంతో ఉదాత్తంగా శ్రీ పప్పు వేణుగోపాలరావుగారు ఎన్నో పుస్తకాలను విరాళంగా ఇచ్చారు. ఇప్పటి వరకు గ్రంధాలయంలో పొందుపరిచిన పుస్తకాలు: కళాపూర్ణోదయం 1, 2 భాగాలు, హరి విలాసం, మొల్ల రామాయణం, మనుచరిత్ర, పాండురంగ మహత్మ్యం, శ్రీ కాళహస్తి మహత్మ్యం, శ్రీ వేంకటేశ్వర మహత్మ్యం, శృంగార శతకములు, విజయ విలాసం, వసు చరిత్ర, క్రీడాభిరామము, బిల్హణీయము, అనిరుద్ధ చరిత్ర, శశాంక విజయం, ప్రభావతీ ప్రద్యుమ్నము, శ్రీ భాగవత హృదయం మరియు అహల్యా శంక్రనందనము. త్వరలోనే ఈ గ్రంధాలయం తెలుగువారందరికీ అందుబాటులోకి రాగలదు. దాతలు ఎవ్వరైనా సరే తమ వద్దగల తెలుగు పుస్తకాలను ఈ గ్రంధాలయానికి విరాళంగా అందచేయవచ్చు.*

## ... వాటా కార్యక్రమాలు



**శ్రీ సత్యనారాయణ వ్రతం:** పండగలు, వ్రతాలు, పూజలు మన సాంప్రదాయంలో ఒక భాగం. దైనందిక కార్యక్రమాల్లో ఎంత తలమునకలై ఉన్నా అంతే ఉత్సాహంగా తెలుగువారు సామూహిక సత్యనారాయణ వ్రతంలో పాల్గొని తమ శ్రద్ధా, భక్తులను చాటుకున్నారు. శ్రీ హరి శీలప్పగారి పౌరోహిత్యంలో జూలై 15న గురు పౌర్ణమి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో పలు కుటుంబాలు పాల్గొని పూజలు జరిపారు.

**భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు:** ఇండియన్ సొసైటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వాటా కూడా పాల్గొంది. తెలుగు సంస్కృతిని తెలియచేసే *ఏరువాక సాగింది* అనే నృత్య రూపకాన్ని ఈ సందర్భంగా తెలుగు పిల్లలు శ్రీమతి అనితగారి ఆధ్వర్యంలో ప్రదర్శించారు. ఇందులో పాల్గొన్న పిల్లల వివరాలు: అభిలాష, ఐశ్వర్య, అమూల్య, నైనా, నిఖిత మరియు అనిష ఈ నేపథ్యంలో దక్షిణ భారతదేశానికి చెందిన పెర్త్ అసోసి యేషన్లు ఫోరం ఆఫ్ సౌత్ ఇండియన్ అసోసియేషన్ అనే కూటమిగా ఏర్పడ్డాయి. ఈ సంఘం ఆధ్వర్యంలో దీపావళి వేడుకలను జరుపనున్నారు.



**బొజ్జగణపతి ఉత్సవాలు:** బొజ్జ గణపతిని అర్చింతుము, విశిష్ట సేవలను సేవింతుము అంటూ తెలుగువారందరూ కలిసి వినాయకచవితిని వైభవంగా జరుపుకున్నారు. వాటా ఆధ్వర్యంలో భక్తులందరూ అమితోత్సాహంతో విధివిధాయకంగా వినాయక వ్రతాన్ని చేసుకుని ప్రసాదాన్ని స్వీకరించారు. శ్రీ వెంకట రెడ్డిగారి సలాంనమస్తే షాప్, ప్రశాంత్ రెడ్డిగారు పూజకు కావల్సిన సామగ్రినంతటిని విరాళంగా ఇచ్చారు. తెలుగు వనితలు కొందరు ప్రసాదాన్ని తయారుచేసి పూజకు వచ్చిన భక్తులందరికి అందచేశారు. డా: సురేష్ దంపతులు, రిడ్జ్ మెడికల్ సెంటర్ (డా: ఆకెళ్ళ మంగగారు) ఈ కార్యక్రమాన్ని స్పాన్సర్ చేశారు.



**3వ వార్షిక క్రికెట్ టోర్నమెంట్:** ఈస్టర్ సెలవల్లో మూడురోజులపాటు జరిగే క్రికెట్ టోర్నమెంట్ ఈ ఏడాది కూడా ఆసక్తిగా సాగింది. మొత్తం ఎనిమిది జట్టులు ఈ టోర్నమెంట్లో పోటీపడ్డాయి. హైద్రాబాద్ ఎక్స్ ప్రెస్, ఈగిల్స్ 11 జట్టులు ఫైనల్స్ కు చేరుకున్నాయి. కాగా వరసగా మూడోసారి హైద్రాబాద్ ఎక్స్ ప్రెస్ కప్పును కైవసం చేసుకుంది. విజేతలకు శ్రీ వికాస్ రాంబాల్, శ్రీమతి మేఘా రాంబాల్ దంపతులు ట్రోఫీలను బహుకలరించారు.

### విజయం— మాధవి మెరెడ్డి

గెలుపన్నది మీ లక్ష్యం చేయండి దానికోసం యుద్ధం

ఓటమన్నది సహజం తనవంచక దూసుకుపొండి

గెలుపు ఓటమి ఒకటే అనుకోండి, ఓటమి గెలుపుకి తొలి మెట్టని తెలుసుకోండి

తప్పుచేశారని పది కారణాలు చూపించిన వారికి,

మంచిచేస్తున్నామని వంద సాక్ష్యాలు చూపించండి

మీరు చేసే పనులు గుర్తించని కళ్ళ కోసం వెతకకండి

మీరు చేసే సహాయం కోసం ఎదురుచూసే కళ్ళు ఉన్నాయని గుర్తుంచకోండి

అనువైన సహాయం చేయండి ఆపదలో ఉన్నవారిని రక్షించండి

నమ్మకంతో ముందుకు వెళ్లండి, విజయం ఎపుడు మీ తోటే ఉంటుందని తెలుసుకోండి

పట్టుదలే గెలుపుకి మూలమని అనుకోండి, లక్ష్య సాధనకు పట్టుదల తోడు చేయండి

మీ విజయాన్ని ఎవరు ఆపలేరని ప్రపంచానకి తెలియచేయండి.

### వచ్చింది, వచ్చింది ఉగాది— ప్రశాంత్ నల్లన

వచ్చింది, వచ్చింది ఉగాది

ఈ రోజే నూతన సంవత్సరాది

వేపచేదు లేని నెలలో

కోయిల కూతలేని రుతువులో

వచ్చింది, వచ్చింది ఉగాది

ఈ రోజే నూతన సంవత్సరాది

మరి అక్కడో (ఇండియాలో)

గెలిచింది ఇండియా వరల్డ్ కప్

వచ్చింది దీపావళి ఉగాది ముందు

ఆస్ట్రేలియాను అవలీలగా దాటేసి

పాకిస్తాన్ ను కుమ్మేసి

గెలిచింది ఇండియా వరల్డ్ కప్

వచ్చింది దీపావళి ఉగాది ముందు

# THE FORUM OF SOUTH INDIAN ASSOCIATIONS

Presents

Come and Celebrate with us



# Deepavali 2011

Food Fair, Multicultural Entertainment & Much More






The Deepavali Festival of Lights 2011 is presented by the four founding members of the Forum of South Indian Associations. Continuing the spirit of CHOGM.

Delicious Indian Food Varieties



Event Highlights

- Multicultural Dance shows
- Fun rides for Kids
- Magician Show for Kids
- Delicious Indian Food Stalls
- Clothes & Accessories Stalls

**FREE ENTRY**

Sunday, 6 November 2011,
From 11am to 3pm
@ Murdoch University Bush Court

Visit our website for more details

http://www.deepavalifestivalperth.com.au/



Indian Multicultural Dances

MALAYALEE ASSOCIATION OF W.A.

**Malayalee Association of Western Australia**
Contact: Rajendra Kurup
Ph: 0402843429
www.mawa.org.au

**Western Australia Kannada Sangha**
Contact: Prasanna Gowda
Ph: 0401171637
www.waks.org.au

**Western Australia Telugu Association**
Contact: Prashanth Mereddy
Ph: 0466360240
www.perthteluguwaru.org/

**Tamil Association of Western Australia**
Contact: Chris Balan
Ph: 0425636602
www.tawa.org.au

Proudly supported by City of Melville

## కలం కాదది.. సాహితీ ఝరి

పదం కాదది, ప్రపంచానికి మేలు కొలుపు. పాట కాదది, ప్రజ్వరిల్లే జీవన వేదం. లోకం బాధంతా తన బాధనుకుని, మానవుడే నా సందేశం, మనుష్యుడే నా సంగీతం అని మరో ప్రపంచానికి స్వాగతం పలికిన శ్రీశ్రీకలం నుంచి జాలువారిన ప్రతి అక్షరం, సాహితీ జగత్తుకే మణిహారం. తన అభ్యుదయ కవిత్వాల ద్వారా సమాజంలో కుళ్లని తూర్పారబట్టిన శ్రీశ్రీ, ఎన్నో కమనీయమైన చిత్ర గీతాలను కూడా సినీ అభిమానులకు అందించారు. కత్తిలాంటి పదునైన మాటనైనా, కోమలమైన పదాన్నయినా శాసించి జనారంజకంగా మలచగలిగే శక్తి ఒక్క శ్రీశ్రీకే ఉందంటే అతిశయోక్తి కాదేమో.

`తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీలెవ్వరు..` అని ప్రశ్నించే, గర్జించే శ్రీశ్రీ, `నా హృదయంలో నిదురించే చెలి, కలలోనే కవ్వించే సఖీ...` అనే ప్రణయ గీతం రాయగలగడం ఆయనకే చెల్లింది. అటు విప్లవ కవిగా, ఇటు సినీకవిగా జోడు గుర్రాల స్వారి నల్లేరు మీద బండి నడకలా ఆయన సాగించగలిగారు. ఆహుతి సినిమాలోని `ప్రేమయే జనన మరణ లీల...` గీతం ద్వారా తన సినీ జీవితానికి అంకురార్పణ చేసిన శ్రీశ్రీ సరళమైన పదాలతో ఎంతో లోతైన అర్థాన్ని తన గీతాల ద్వారా ప్రజలకు అందించారు. `వెలుగు -నీడలు` సినిమాలోని `కలకానిది, నిజమైనది, బ్రతుకు కన్నీటి ధారలలోనే బలిచేయకు...` అనే పాట అందుకు నిదర్శనం. అక్కా-చెల్లెళ్లు చిత్రంలోని `వినరాని మాటలే..` అనే పాటలే `జీవితమే ఒక చదరంగం పావులే కదా జీవులందరూ, తెలియనిది ఆట, కనబడదొక బాట...` అని జీవిత సారానంతా ఒక్క వాక్యంలో వివరించాడు. `ఆకాశవీధిలో, అందాల జాబిలి, వయ్యారి తారను చేరి ఉయ్యాల లూగెనె, సయ్యాటలాడెనే..`, `తూరుపు సింధూరపు మందారపు వన్నెలలో ప్రాదయ రాగం`, `మనసున మనసై, బ్రతుకున బ్రతుకై, తోడకరుండిన అదే భాగ్యమో` వంటి సుమధుర గీతాలను శ్రీశ్రీకలం నుంచి వెలువడ్డాయంటే ఎందరో నమ్మకపోవచ్చు.

అయితే, శ్రీశ్రీ అభ్యుదయ భావాలను సినీ గీతాల్లో కూడా ప్రదర్శించారు. యమగోల చిత్రంలోని `సమరానికి నేడే ప్రారంభం, యమరాజుకు మూడెను ప్రారబ్ధం..`, భూమికోసం లోని `ఎవరో వస్తారని, ఎదో చేస్తారని ఎదురు చూసి మోసపోకుమా..` మరో ప్రపంచంలోని `ఆకాశమంటే మేడలతో, ఆకలిమంటల పీడలతో ధనికుల కోసం పేదలు కట్టిన మహా మంచి ప్రపంచం.. ఓహోహో మరో ప్రపంచం..`లు కొన్ని మచ్చుతునకలు మాత్రమే. అలాగే, `పాడవోయి భారతీయుడా, ఆడి పాడవోయి విజయగీతికా..` అనే వెలుగు-నీడలులోని దేశభక్తి గీతంలో కూడా `ఆకాశం అందుకునే ధరలొకవైపు, అదుపులేని నిరుద్యోగమింకొకవైపు, అవినీతి, బంధుప్రీతి, చీకటి బజారు అలముకున్న నీదేశం ఎటు దిగజారు..` అని ప్రశ్నించడంలో `ప్రతి మనిషి, మరో మనిషిని దోచుకునేవాడే..` అనడంలోనూ, `ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం, నరజాతి సమస్తం పరపీడన పరాయణత్వ`మని వాపోయినట్టే అన్పిస్తుంది.

జానపదం ధ్వనించే `ఓ రంగయో పూలరంగయో..`పాటను చాలామంది కొసరాజు రచనగా భ్రమిస్తారు. ఈ గీతం రాసిన శ్రీశ్రీ, వాగ్దానం సినిమాలో బహుళ ప్రాచుర్యం పొందిన రేలంగిపైన చిత్రీకరించిన హరికథను, సంగీత లక్ష్మి చిత్రంలోని కృష్ణార్జున సంవాదాన్ని కూడా రాసి సకల కళాప్రావీణ్యుడననిపించుకున్నాడు. కురుక్షేత్రంలోని పతాక సన్నివేశానికి రాసిన `ధర్మక్షేత్రం, ఇది కురుక్షేత్రం..` అనే పాటలో కఠినమైన పదాలను కూర్చిన శ్రీశ్రీ దేవతలో `బొమ్మని చేసి ప్రాణం పోసి ఆడేవు నీకిది వేడుకా...` అని సరళమైన పదాలనుపయోగించి మెప్పించాడు. ఇలా మాటలను, అక్షరాలను శాసించగలడు కనకే తెలుగు సినీ రచయితలలో శ్రీశ్రీకి మాత్రమే జాతీయ స్థాయిలో ఉత్తమ గీతరచయిత అవార్డు లభించింది. అల్లూరి సీతారామరాజు చిత్రానికే హైలెట్ అనిపించుకున్న `తెలుగువీర లేవరా, దీక్షబూని సాగరా` పాటకు ఆయనకు ఈ అవార్డు లభించింది. మళ్లీ పాతిక వసంతాలు గడిస్తేగాని మరో తెలుగు సినీరచయితకు ఈ అవార్డు లభించలేదన్నది గమనార్హం.

చిలకా-గోరింక సినిమాలో హాస్యజంట పద్మనాభం, రమాప్రభలపై చిత్రీకరించిన `చెమ్చాతో సముద్రాన్ని తోడశక్యమా` అనే పాటను రాసిన శ్రీశ్రీ పంతులమ్మ, భార్యాభర్తలు సినిమా కోసం పద్యాలను సైతం రాసి అందరిని మెప్పించారు. మొదట్లో డబ్బింగ్ చిత్రాలకు మాటలు, పాటలు రాసి తిరుగులేనివాడిగా పేరు తెచ్చుకున్న శ్రీశ్రీ క్రమేపి తెలుగు ప్రేక్షకుల హృదయ పీఠాన్ని అలంకరించారు. దేవుడు చేసిన మనుష్యుల్లారా లో టైటిల్ సాంగ్, గాంధారి గర్వభంగంలో మానవుని శక్తి, యుక్తులను తెలిపే `పదునాలుగు లోకముల దురేలేదే .. చూడగా మనుష్యుడిల మహానుభావుడే (ఈ పాటను అనుకరిస్తూ తర్వాత బాలభారతంలో `మానవుడే, మహనీయుడు, శక్తిపరుడు యుక్తిపరుడు..` అనే పాటను మరో సినీకవి రాశాడు), తోడికోడళ్లులో `కారులో షికారు కెళ్లే పాల బుగ్గల పసిడిదానా..` గుండమ్మ కథలో `లేచింది నిద్ర లేచింది మహిళా లోకం..` శభాష్ రాముడులోని `జయంబు నిశ్చయంబురా భయండు లేదురా..`

పాడిపంటలు, మనుష్యులు మారాలి, కులగోత్రాలు, విప్లవశంఖం, పునర్జన్మ, శ్రీకృష్ణతులాభారం, పంతాలు -పట్టింపులు, పెళ్లీడు పిల్లలు, దానవీరశురకర్ణ, ఆరాధన ఇలా ఎన్నో చిత్రాల్లో మరిపించే, మనసుల కదిలించే, ప్రేరణ కలిగించే పాటలను ప్రేక్షకులకు అందించిన శ్రీశ్రీ చెప్పదల్చుకుంటే, అర్థం చేసుకోగలిగే శక్తి ఉంటే ప్రతిపదం, కోటితంత్రులై జనజీవనహేళను తెలుపుతాయని నిరూపించాడు. జీవితంలోని ఎన్నోచేదు నిజాలను `తలచేది జరగదు, జరిగేది తెలియద`ని చెపుతూ, `శోధించి, సాధించాలి అదే ధీరగుణమని` తన గీతాల ద్వారా ఆంధ్రులకు సందేశాన్నిచ్చి చిత్ర జగత్తులో ధ్రువతారగా నిలిచిపోయాడు.

## ... ఆధ్యాత్మికం

**పుష్యమాసమున సూర్యుడెలా ఉంటాడు?**

పుష్యమాసమున సూర్యుడు భగ నామధేయుడై తన రథముపై సంచరించును. ఆయువను రుషి, స్ఫూర్జను రాక్షసుడు, పూర్వచిత్తి అను అప్సరస, ఊర్ణను యక్షుడు, కర్కోటకుడను సర్పం, అరిష్టినేమను గంధర్వుడు వెంటనుందురు. తిధి, వార, మాస, సంవత్సర, ఆయన, ఘటికలు మొదలగు కాల విభాగములకు భగాదిత్యుడు అధిదేవత. పదకొండువేల కిరణములతో రక్త వర్ణుడై శోభిల్లును.

**ఆశ్వయుజ మాసమున సూర్యుడెలా ఉంటాడు?**

ఆశ్వయుజమాసమునందు తన రథముపై త్వష్ట అను సూర్యుని వెంట జమదగ్నిఅను మహార్షి, శతజిత్ అను యక్షుడు, తిలోత్తమను అప్సరస, బ్రహ్మాపేతుడను రాక్షసుడు, కంబళుడను సర్పం, ధృతరాష్ట్రుడను గంధర్వుడు పయనించుదురు. ఈ త్వష్టాదిత్యుడు పెక్కు శిల్పములకు నిర్మాత, వివిధ ధాతువుల వన్నెలలో ప్రకాశించుచూ, ఎనిమిదివేల కిరణములతో ప్రకాశించును. ఈయన చిత్రవిచిత్రములైన వర్ణముతోనుండను.

**మార్గశిర మాసమున సూర్యుడెలా ఉంటాడు ?**

మార్గశిరమాసమున అంశమంతుడను సూర్యుడు తన రథముపై సంచరించును. కశ్యపమహర్షి, విద్యుచ్ఛత్రువు అను రాక్షసుడు, ఊర్వశి అను అప్సరస, తారక్ష్యడను యక్షుడు, మహాశంఖమను సర్పం, రుతుసేనుడను గంధర్వుడు వెంటనుందురు. ఈ సూర్యుడు ఐశ్వర్యంను గ్రహించును. తొమ్మిదివేల కిరణములతో ప్రకాశించుచూ, ఆకుపచ్చ వర్ణముతో శోభిల్లును.

**కార్తీక మాసమున సూర్యుడెలా ఉంటాడు ?**

కార్తీక మాసమునందు విష్ణువు అనుపేరుగల సూర్యుడు తన రథముపై సంచరించును. విశ్వామిత్రను రుషి, మఖాపేతను రాక్షసుడు, రంభ అను అప్సరస, సత్యజిత్తను యక్షుడు, అశ్వతరము అను సర్పం, సూర్యవర్చసుడను గంధర్వుడు వెంటనుందురు. ఈయన సూర్యమండల మధ్య స్థితుడై యుండును. మూడు వేదములు ఈయనను స్తుతించును. గాయత్రీ మంత్రము చేత ప్రతిపాద్యుడై ఈ విష్ణువునికిదే నమస్కారము. విష్ణాదిత్యుడు ఆరువేల కిరణములతో అరుణ వర్ణుడై శోభిల్లును.

ఆదిత్య శ్లోకం: *మిత్ర, రవి, సూర్య, భాను, ఖగ, పూష, హిరణ్యగర్భ, మరీచాదిత్య, సవిత్రర్క భాస్క రేభ్యోనమ:*

## ఆట విడుపు

### పొడుపు కథ

*అడవిలో పుట్టింది, అడవిలో పెరిగింది, మా ఇంటికి వచ్చింది, తైతక్క లాడింది.*

### Quiz Time

Q 1) Who is the demon who stole the Vedas?

Q 2) In Punjab what is the Ugadi festival called?

Q 3) It is believed that during Ugadi festival Goddess Lakshmi resides in...

Q 4) Who is the creator of the famous "kaantam" character?

Q 5) Who designed Indian National flag?

Q 6) Who wrote "Maa Telugu talliki mallepudanda" song?

Q 7) Who is famously known as Andhra Shelly?

Q 8) Which song of Sri Sri won the National Award for best lyrics?

Q 9) Who referred to Telugu as "Italian of East"?

Q 10) Who is known as "Andhra Netaji"?

**మన ఉగాది — శోభ ఈరంకి**

ఉగాది ఊసు వినగానే

ఊహల్లోకి జారుకుంది నా మనసు

లేత మామిడి కోతలు, కొమ్మల్లో కోయిలమ్మ కుహు, కుహూలు

వేపపూవు కోసం చెట్టెక్కి అమ్మతో తిన్న చివాట్లు

చిన్ననాటి జ్ఞాపకాలు చట్టుక్కున ముట్టాయి

మరి మనం చేసుకుంటున్నవి వాటా ఉగాది సంబరాలు

ఇక్కడ ఉగాదిపూట లేతమామిడి కోతలేదు

వేపచెట్టు పూతలేదు, కోయిలమ్మ కూతలేనేలేదు

అయితేనేం, పంచుకునే మనసులున్నాయి, పెంచుకున్న స్నేహాలున్నాయి

విసురు, కసురుల్లోంచి విచ్చుకున్న స్నేహాలున్నాయి.

విసురు, కసురుల్లోంచి విచ్చుకున్న చక్కని బంధాలున్నాయి

షడ్రుచుల ఉగాదిపచ్చడుంది.షడ్రసోపేతమైన విందు ఉంది

వినోదంగా సాగే ఉగాదులున్నాయి


ఈ శ్రీఖరనామ సంవత్సరం మనందరికీ శ్రీకరమూ, శుభకరమూ అవాలని ఆశిస్తూ...

## Story time: **Lord Ganesha**

Lord Ganesh is the virtual son of Lord Shiva and goddess Parvathi. The story of creation of Ganesh is a very fascinating one.

A long long time ago when Lord Shiva, was away fighting for the gods, goddess Parvathi was alone at home. On one occasion, she needed someone to guard the house when she was going for a bath. Unable to think of an alternative, she used her powers to create a son, Ganesh. She instructed Ganesh to keep strict vigil on the entrance to the house and not to allow anyone into the house. Ganesh agreed and stayed on the strictest of strict vigils.

In the meantime Lord Shiva returned after a glorious victory for the gods, only to be stopped at the entrance by Ganesh. Ganesh, acting on Parvathi's orders verbatim, did not allow Shiva to enter the house. Lord Shiva was enraged beyond control and in a fit of rage slashed the head of Ganesh. In the meantime Paravti came out from her bath and was aghast at the scene. She was very, very angry at her lordship for what had happened and explained him the situation.




Lord Shiva wanted to make it up to Parvathi and agreed to put life back into Ganesha by putting the head of the first living creature that came in sight which was sleeping with its head towards north. He sent his *ganas* in search of the creature. The first creature which came in sight was an elephant. So Lord Shiva re-created his son with the head of the elephant. Hence the trunk of Lord Ganesha.

Parvathi was still not totally happy with the deal and wanted more. Then Shiva granted Ganesha a boon that before beginning of any undertaking or task people would worship Lord Ganesh. Thus the reason for worship of Ganesha before start of any work.

There are many stories about Lord Ganesh.

On an occasion, Shiva and Parvati had been given a fruit by the gods and both the sons Ganesh and Murugan (Kartikeya or Skanda or Kumara Swamy) wanted it. Some legends claim the dispute was about who was elder of the two. Anyway the parents then suggested that the one who circled the world three times and came back first would get it as a prize. Kartikeya got on the peacock, his *vahana*, and flew around the world stopping at all sacred spots on the way and offering his prayers. But at every major stop, he would find Ganesha ahead of him and was perplexed.

Ganesha understood that his vehicle, the mouse, would not be able to compete with Skanda's peacock and he could never beat Kartikeya.

But he thought for a while and came up with a solution. He walked around his parents, Shiva and Parvati, three times, with great devotion. When his parents asked him why he was not circling the globe, he answered that his parents are the whole world. I need go no further to travel the whole world.

Skanda on returning back learned of this, and accepted the superiority of Ganesha, and bowed to him.

Another story about Ganesha is:

It was Ganesh's birthday and he had been invited for dinner at a devotee's house. Ganesh had a very heavy meal and was returning home on his mouse, when a snake crossed their path. Seeing this, the mouse got very frightened and ran away, in the process felling Ganesh. Ganesh fell and his stomach, which was very full, burst open. Seeing this the moon burst out laughing. Ganesh felt very humiliated, so he killed the snake and tied it around his stomach. He then gave chase to the moon who ran for his life. The moon managed to evade Ganesh and hid in his palace. Ganesh soon came there and stood guard outside, telling the moon, "Where will you go now? You have to come out sooner or later and then I'll take my revenge".

It became very dark, as the moon refused to come out. This resulted in chaos on earth. The gods went and pled with Ganesh to free the moon. Ganesh finally relented and let the moon come out, but cursed him saying, " You hid in your house like a thief. Therefore, anybody who sees you on my birthday, will be implicated as a thief". This is the reason why we are not supposed to look at the moon on the auspices of Ganesh Chaturthi. This was also the reason why Shri Krishna was accused of stealing the Shymantaka gem.

# . . . బాలవినోదిని

**నీతి పద్యము**

ఉపకారికి నుపకారము విపరీతము
గాదుసేయు వివరింపంగా నపకారికి
నుపకారము నెపమెన్నక
సేయువాడు నేర్వరి సుమతీ

***Upakaariki nupakaaramu vipareetamu***
***gaadusaeyu vivariMpaMgaa napakaariki***
***nupakaaramu nepamennaka***
***saeyuvaaDu naervari sumatee***

**Meaning**: There is nothing great in doing good to a person from whom some help has already been received. A person who unhesitatingly and without finding fault helps an ill-doer, is a skilful person.

**భక్తి పద్యము**

త్వమేవ మాతా చ పితా త్వమేవ
త్వమేవ బంధుస్చ సఖా త్వమేవ
త్వమేవ విద్యా ద్రవినం త్వమేవ
త్వమేవ సర్వం మమ దేవ దేవ.

***Tvameva maataa cha pitaa tvameva***
***Tvameva bandhuscha sakhaa tvameva***
***Tvameva vidhyaa dravinam tvameva***
***Tvameva sarvam mama deva deva.***

**Meaning:** You alone are the mother and father. You alone are the relative and friend. You alone are the knowledge and the wealth. You are everything to me, O Lord.

## బాల ప్రతిభ



ఉగాది సందర్భంగా చదువుల్లో, ఆటల్లో, తదితర అంశాలలో ప్రతిభ కనపర్చిన బాల, బాలికలను గుర్తించి వాటా వారికి సర్టిఫికెట్లను అందించింది.

వారి వివరాలు:

అఖిల్ వన్నంరెడ్డి, శశాంక్ గదిరాజు, సింధు గమిని, హరిప్రియ ఉత్తలూరు, మెహతి పువ్వాడ, వర్ష బాలస, అభిలాష పింగళి, మాధురి, దిలాన్ నోరోన్హ, వీరు గేట్ పరీక్షలో సాధించిన ప్రతిభకుగాను సర్టిఫికెట్లు ఇవ్వటం జరిగింది.

భరత్ పోతుకూచి, హేమ చెరుపల్లి, కౌశిక్ పల్లాదులు టెరిటరీ పరీక్షల్లో సాధించిన విజయాలకుగాను, యష్ వర్ధన్ రెడ్డి మెరెడ్డి, అమృత లకోజాలు లెక్కల్లో కనపర్చిన ప్రతిభకుగాను సర్టిఫికెట్లు పొందారు.

చదరంగంలో అత్యుత్తమ ప్రతిభని కనపర్చి, పది అంతకంటే తక్కువ వయస్సుగల వారి గ్రూపులో వెస్టన్ ఆస్ట్రేలియా లోనే ఏడవ స్థానాన్ని పొందిన శ్రీ కృష్ణ ధర్మపురి స్వాన్ క్రిష్టియన్ కాలేజీ బ్లిట్జ్ ఛాంపియన్ షిప్ లో రెండవ స్థానాన్ని, జూనియర్ ఇంటర్ స్కూల్ టోర్నమెంట్ లో ప్రథమస్థానాన్ని పొందటంతో పాటు 2010 లో జరిగిన మరిన్ని పోటోల్లో తన ప్రతిభను కనపర్చినందుకుగా కూడా వాటా పురస్కారాన్ని అందచేసింది.














**Answers for Quiz: 1.** Somkasura, 2.Bisakhi, 3. Fire, 4. Muni Manikyam, 5. Pingali Venkaiah, 6. Sankarampadi sundarachari, 7. Devulapalli Krishnasastri, 8. Telugu Veera Levara, 9. C P Brown  10. Madduri Annapurnayya  పొడుపుకథ: కవ్వం

# అవి—ఇవీ

## వాటా టీం — సంపూర్ణ

కొలువైన వాటా సామ్రాజ్యపు ప్రభువు

ఆసీనంపబడిన వాటా మూర్తి

గలగల విత్తము మ్రుగించె వెంకటాచలుడు

టకటక వాటా వార్త ప్రసాదించేసే కార్యదర్శి

నలుమూలల చాటింపబడుతున్న ప్రశాంతత

రమేషం,నగేషం,రాజేషం త్రిమూర్తుల వాటా సన్నిదిన

హరి హరి నామములతో సస్యశ్యామలం చేసే

మరి ఎందరో ఆంధ్ర దేశం జనుల

వాటా మైత్రి తమ నూతన ఉగాది సంవత్సరమునకు నాంది పలికారు

నూతన శుభాకాంక్షలు తెలుపుతున్నారు!!

## స్వాగతం శ్రీఖర ఉగాది — దేవులపల్లి భార్గవి

పుష్ప పూజితాలు , కోయిల కూజితాలు

మధు కరాల మకరందాలు, సెలయేరుల సరిగమలు

నెమళ్ళ నాట్యాలు, హంసల నడకలు

శుభమంటూ అడుగిడింది చైత్ర

వసంతా గమనం



జగమంతా నిండింది నవ్య కాంతి

తెలుగిళ్ళలో వెలసింది వెన్నల కాంతి

శ్రీఖర నూతన వత్సర వెలుగులో

ఆ వెలుగులో... ఆ బాటలో

పయనిద్దాం... నూతనోత్సాహతో

పంచుకుందాం... ఉగాది పచ్చడి రుచులతో

ఉగాది పచ్చడి

షడ్రుచుల సంగమం, సుఖ దుఃఖాల సమన్వయం

ఆందుకే

శ్రీవిరోధికి వీడ్కోలు శ్రీఖరానికి స్వాగతమంటూ

మీ ఆందరికి ఉగాది శుభాకాంక్షలు.

## నేటి, రేపటిల ఉగాది — సౌమ్యశ్రీరాళ్లభండి

ఆశువుగా కవిత చెప్పడానికి అల్లసాని వారిని కాదు .

గొంతెత్తి పాడడానికి ఆమనిని కాదు.

పురివిప్పి ఆడడానికి నెమలిని కాదు.

మిమ్మల్ని మరిపించడానికి మణిరత్నాన్ని కాదు.

అయినా,

శ్రీకారం చుడుతున్నాను

శ్రీఖర నామ సంవత్సరాదినాడు

శ్రీజనుల సమ్మతితో.....

మావి చిగురు

వేప పువ్వు

కొత్త బెల్లం

పాత జ్ఞాపకం

వెరసి ఉగాది.



వాసంతం

వేడి గాల్పు

వాన చినుకు

మంచుదుప్పటి

వెరసి ఉగాది

సుఖః దుఃఖాల తీపి

కోపతాపాల కారం

గిల్లి కజ్జాల పులుపు

మంచి చెడుల చేదు

వెరసి ఉగాది.

నిన్నటి మరపు

నేటి తలపు

రేపటి వెలుగు

వెరసి ఉగాది.




## Umas Beauty Salon
(A mother's touch)
**Padmavati**

2, The Parapet
Willetton
Ph - 0893549308 Mob - 0402822689
ABN : 73052324414





## Indian Express
Catering Services

contact: HARI PINGALI
0401522106



**Vishnu Sahasranama Parayana & TeluguWAru Hhosting**

TeluguWAru hosts Vishnu Sahasranama Parayana
and prasadam distribution at
Perth Hindu Temple (Canningvale temple)
on every Second Saturday starting 7.00pm.
hosting opportunity is open to every one.
If you are interested to host, please contact

Hari Chillapa, Religous Coordinator, WATA
email: chillapa@hotmail.com


మీ వ్యాపార / సంస్థల
ప్రగతికి...
సులువైన మరియు విలువైన
మార్గం
అత్యధిక సభ్యులు కలిగిన
వాటా లో
ప్రకటనలు ....
వివరాలకు వాటా
సెక్రటరీ లేదా ట్రెజరర్ ను
సంప్రతించండి

సరదాలకు..
సంతోషాలకు..
వేడుకలకు..
పరస్పర సహాయ
సహకారాలకు..
వ్యక్తిత్వ / సాహిత్య /
సాంస్కృతిక వికాసానికి

ఏకైక వేదిక: వాటా

సభ్యులు గా చేరండి.

వివరాలకు:
సెక్రటరి / ట్రెజరర్ లను
సంప్రదించండి


*Telugu Priest*
## Hari Prasad Sharma
For Priest service for all vrathas, Gruha pravesha's & homas. Janam Kundal (Horoscope) & astrology for new born babies & basic vastu consultants
chillapa@hotmail.com





## Salam Namaste
Shop 1 - 8/912
Albany Hwy
East Vic Park
Ph: 0894701361

Shop 2 - 1485 Albany Hwy
Beckenham
Ph: 0893585938 Fax: 0894514635





websites.logos. seo.print.

Affordable websites
for small businesses
concept Designs
CONTACT US
mail:neelimadavuluri@yahoo.com
mobile: 0431327964




© Copyright 2011 Western Australian Telugu Association